శ్రీ కృష్ణుడి వేషధారణలో చిన్నారులు

కనులపండువగా శ్రీకృష్ణాష్టమి

ఇంటింటా చిన్ని కృష్ణులు

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సోమవారం అన్ని మండలాల్లోనూ శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఇంటింటా చిన్ని కృష్ణులు, గోపికలు సందడి చేశారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలంకరించి మురిసిపోయారు. అనంతరం పలు ఆలయ కమిటీల బాధ్యులు కూడా తమ ఆలయాల వద్ద సాయంత్రం వేళ ఉట్టికొట్టే వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే, పాఠశాలలకు వరుస సెలవులు రావడంతో ఇంట్లోనే చిన్నారులను ముస్తాబు చేసి వేడుకలను జరుపుకున్నారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, శ్రీకృష్ణుడి డోలారోహణ నిర్వహించారు. ఖమ్మం నగరంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ చిన్నారులకు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలు వేశారు. ఖమ్మం స్మార్ట్‌కిడ్జ్, విద్యాక్షేత్ర పాఠశాలల్లో విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా గోపికల వేషధారణలు వేసి కోలాట నృత్యాలతో అలరించారు. ఉట్టికొట్టే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

– నమస్తే నెట్‌వర్క్

సత్తుపల్లి టౌన్: పూజల్లో పాల్గొన్న సంద్ర

ఎర్రుపాలెం :జమలాపురం ఆలయంలో..

బోనకల్లు : ఉట్టికొట్టే కార్యక్రమం

ఖమ్మంలోని అంగన్‌వాడీ కేంద్రంలో..

ఖమ్మం స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో..

మధిర : శ్రీనిధి డిగ్రీ కళాశాలలో..

చింతకాని : నేరడలో..

బోనకల్లులో..

పెనుబల్లి: బంజరలో ఉట్టికొడుతున్న చిన్నారులు

'మదర్'ను మించిన మానవతావాది లేరు..

నోబెల్ గ్రహీత, భారతరత్న మదర్‌థెరిస్సా జయంతి వేడుకల్లో వక్తలు

ఖమ్మం/ రఘునాథపాలెం/ ఖమ్మం సిటీ/ వైరా టౌన్, ఆగస్టు 26 : అభాగ్యులను అక్కున చేర్చుకొని వారికి అసమాన్య సేవలందించిన మదర్‌థెరిస్సా గొప్ప మానవతావాది అని వక్తలు పేర్కొన్నారు. ఆమెను మించిన మానవతావాదులు ఈ విశ్వమానవాళిలో మరెవ్వరూ లేరని స్పష్టం చేశారు. నోబెల్ శాంతి పురస్కార గ్రహీత, భారతరత్న మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా వివిధ పార్టీలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో సోమవారం వేడుకలు నిర్వహించారు. అనాథలకు అన్నదానాలు, పేదలకు పండ్ల పంపిణీలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ.. మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచే మదర్‌థెరిస్సాకు మరెవ్వరూ సాటిసారరని పేర్కొన్నారు. నాయకులు నెమలి కిశోర్, మాతంగి అనిల్‌కుమార్, షకీనా, సిద్దాసా హెబ్, ఉస్మాన్, ఆరెంపుల వీరభద్రం, ఎడవెల్లి భిక్షం, కంపాటి రవి, ప్రవీణ్, మల్లేశ్, జ్యోతి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహాసేన (ఎస్ఎస్‌బీఎం) ఆధ్వర్యంలోనూ ఖమ్మంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పేదలకు పండ్ల పంపిణీ చేశారు. థెరిస్సా ఆశ్రమంలో అన్నదానం చేశారు. సంఘం బాధ్యులు మంద సంజీవరావు, చిన్న డేవిడ్, ఇమ్మానియేల్, నంది పాటి అభిషేక్, రమేశ్, ప్రభాకర్, రాధాకృష్ణ, కల్యాణి, రాజేశ్, రాము, సురేందర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఖమ్మంలోని దాసరి ఫౌండేషన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు లయన్స్ క్లబ్ బాధ్యులు అన్నదానం చేశారు. పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, శ్రీరామ్, పూర్ణచంద్రరావు, దుర్గా నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు, వెంకయ్య, రాజు పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా విగ్రహానికి డాక్టర్ కోటయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. కొల్లా రాంబాబు, పెనుగొండ ఉపేంద్రరావు, మరికంటి రాంగోపాల్, నూకల ప్రసాద్, చింతోజు నాగేశ్వరరావు, వై.రాజారావు, తాడికొండ రాము, మిట్టపల్లి కిరణ్, దారా కృష్ణ పాల్గొన్నారు.

ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు

వైరాటౌన్ : మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

పండ్లు పంపిణీ చేస్తున్న మంద సంజీవరావు

ఖమ్మంలోని వృద్ధాశ్రమంలో మదర్‌థెరిస్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

పెనుబల్లిలో వైద్యశిబిరం

పెనుబల్లి, ఆగస్టు 26: వీఎం బంజర పీహెచ్‌సీ వైద్యాధికారి ఆధ్వర్యంలో సోమవారం పెనుబల్లిలో వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలతో ఆరు టీంలుగా ఏర్పడి ఇంటింటికెళ్లి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. రోడ్ల వెంబడి బ్లీచింగ్, నీరు నిల్వ ఉన్న మురుగు గుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమంలో డాక్టర్ ధరణి, మౌనిత, పీహెచ్ఎన్ సుగుణదేవి, పర్యవేక్షకులు బీ నాగేశ్వరరావు, బషీ రుద్దన్, నిర్మలాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ పుల్లమ్మ, హెల్త్‌అసిస్టెంట్ కరీముల్లా, రవి, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రమ్ములో ఉన్న నీటిని తొలగిస్తున్న సిబ్బంది

ఖమ్మంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం, ఆగస్టు 26: ఖమ్మం నగరంలోని లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం పంపిణీ చేశారు. నగరంలోని 51, 52, 58 డివిజన్ల లబ్ధిదారులకు మంజూరైన ఆయా చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ

వైద్యశిబిరం విజయవంతం

రాఘవాపురంలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ అల్తాఫ్

చింతకాని, ఆగస్టు 26 : మండల పరిధిలోని రాఘవాపురం, కొదుమూరు గ్రామాల్లో సోమవారం చింతకాని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగీ, చికెన్‌గున్యా, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఆగి ఉన్న నీటిలో ఆయిల్‌బాల్స్ వదిలిపెట్టారు. 212 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో సీహెచ్‌వోటీ వీరేంద్ర, సూపర్‌వైజర్ వేమిశెట్టి కృష్ణారావు, పల్లె దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

కారేపల్లి కళాకారుడికి గోల్డ్‌మెడల్

అవార్డు అందుకుంటున్న ఆదెర్ల శంకర్

కారేపల్లి, ఆగస్టు 26 : మండల కేంద్రానికి చెందిన కళాకారుడు ఆదెర్ల శంకర్‌కు గోల్డ్ మెడల్ లభించింది. న్యూలైఫ్ టెక్నాలిజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మదర్‌థెరిస్సా గోల్డ్‌మెడల్ అవార్డుకు శంకర్ ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవంలో యూఎస్ఏకు చెందిన క్రిస్టియన్ లీడర్‌షిప్ యూనివర్సిటీ ప్రతినిధి జోసెప్ పాలెంగి చేతుల మీదుగా శంకర్ సోమవారం గోల్డ్‌మెడల్ అందుకున్నారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండే శంకర్‌కు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

వాల్‌పోస్టర్ విడుదల

వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న మహిళలు

కారేపల్లి, ఆగస్టు 26 : హైదరాబాద్‌లో ఈ నెల 31వ తేదీన జరగనున్న ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఏడో మహాసభలను విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై.జానకి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం ప్రచార వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. దేశంలో ఎన్నడూ లేనివిధంగా మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సంగక్క, మున్నీసా బేగం పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషిచేస్తా

మిట్టపల్లి కిరణ్‌కుమార్

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

వైరాటౌన్, ఆగస్టు 26 : వైరా మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికల ప్రచారం సోమవారం ప్రారంభించారు. మండల అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న మిట్టపల్లి కిరణ్‌కుమార్ తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యండ్రపూడి శివశంకర్, నూకల ప్రసాదరావు, కొల్లా రాంబాబు, మురళీకృష్ణ, వెంకటరమణ, విజయ్‌కుమార్, సందీప్, కృష్ణ, సాయినిఖిల్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

వైరాటౌన్, ఆగస్టు 26 : గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోట కూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పెనుగొండ రిషి, బానోతు గీతా శ్రీనుకు లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందించారు. ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీఎస్‌టీ కోఆర్డినేటర్ శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, వరలక్ష్మి, విశ్వేశ్వరరావు, కిషన్, పుల్లారావు, రామకృష్ణ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నివాళి అర్పిస్తున్న కొండబాల

ముదిగొండ, ఆగస్టు 25 : మండల పరిధిలోని పండ్రేగుపల్లి, కమలాపురం గ్రామాల్లో సోమవారం పర్యటించిన సీడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పలు బీఆర్ఎస్ కుటుంబాలను పరామర్శించారు. ఆరోగ్య సమస్యలతో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆర్‌డీఐ, ప్రియదర్శిని సంస్థల మధ్య ఒప్పందం

ఒప్పందం కుదుర్చుకుంటున్న కళాశాల చైర్మన్ నవీన్‌బాబు

ఖమ్మం రూరల్, ఆగస్టు 26 : మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల, ఆర్‌డీఓ సంస్థల మధ్య సోమవారం ఒప్పందం జరిగినట్లు కళాశాల చైర్మన్ కాట్రెపల్లి నవీన్ బాబు తెలిపారు. ఆర్‌డీఓ సంస్థ ప్రతినిధి నామా కార్తీక్ మాట్లాడుతూ ఆసక్తి కలిగిన పలు రంగాల్లో అవగాహన ఒప్పందాలు(ఎంఓయూ) కుదుర్చుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీ గోపాల్, డైరెక్టర్ ఏ వెంకటరమణతో పాటు ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్**-2వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ బాలాజీ** S/o: **భీమా, వయస్సు:** 35సం॥లు, **వృత్తి :** కూలీ, **నివాసం :** ఇ.నెం.6-83, పెద్దతండ గ్రామం, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, కూసుమంచి సబ్ రిజిష్ట్రార్ వారి అధికార పరిధిలో రఘునాథపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామపంచాయితీ పరిధిలో, రఘునాథపాలెం రెవిన్యూ గ్రామ సర్వే నెం.161/ఇ1, 164/ఇ1,164/ఇ2 మరియు 165/ఇ, **డాక్యుమెంట్ నెం.1633/2020,** మిం.లే. గ్రామ LOHITHA RESORTS PHASE -1, ప్లాటు నెంబరు : 419, విస్తీర్ణము : 111-11=92-89 చ॥మీ॥ గల స్థిరాస్తి నివేశన ఖాళీ స్థలమునకు హద్దులు :**తూర్పు :** ప్లాటు నెం.411, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరము :** ప్లాటు నెం.418, **దక్షిణము :** ప్లాటు నెం.420.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **అంగిలి అలియాస్ అంగిడి పవన్** S/o: **సుధాకర్, వయస్సు:** 19సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం.1-71/బి, ఆత్కూరు గ్రామం, మధిర మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని ఖమ్మం రెవిన్యూ డివిజన్, మధిర మండలం ఆత్కూరు గ్రామపంచాయితీ రికార్డులలో ఇంటి నెం.4-52A గా (అసెస్మెంట్ నెం. 678) గా నమోదు కాబడి 136.97ఇ చ॥గ॥ (114.52చ॥మీ॥) **డాక్యుమెంట్ నెం.1730/2024,** నివేశన స్థలములో నిర్మించి యున్నటువంటి ఎసిసి నిర్మాణ వైశాల్యం 144.00చ॥అ॥ యుక్తముగా (To ba Dismantled) కూలిపోవుటకు సిద్ధముగా ఉన్నటువంటి ఆస్థికి హద్దులు : **తూర్పు :** కూరాకుల దుర్గారావు గారి వ్యవసాయ భూమి, **దక్షిణము :** బొడ్డు గోపయ్య గారి ఖాళీ స్థలము, **పడమర:** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** ఉయ్యాల రామప్ప గారి ఖాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సత్తెనపల్లి @ దుంపటి శేషమ్మ** W/o: **సతీష్,** తండ్రి : **వెంకన్న, వయస్సు:** 22సం॥లు, **నివాసం :** కొత్తకాచారం గ్రామం, కొణిజర్ల మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండలం, కొత్తకాచారం గ్రామపంచాయితీలో చేరిన కాచారం గ్రామ రెవిన్యూ రికార్డులో చేరిన నివేశన స్థలము విస్తీర్ణము :152.20 చ॥గ॥ ఇందుకు సరియగు 127.25 చ॥మీ॥లు అందు గల ఇంటి నెం.1-81 గా గల గృహము ఎసిసి నిర్మాణము వైశాల్యం 156 Sq.Fts, **డాక్యుమెంట్ నెం. 2672/2024,** ఆర్‌సిసి నిర్మాణ వైశాల్యం 392 Sq.fts అట్టి గృహము యొక్క వయస్సు :15సం॥లు, వార్షిక అద్దె రూ.6,000/- లు అట్టి స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర:** రావుల వెంకటేశ్వర్లు గారి ఖాళీ స్థలము, **ఉత్తరము :** బండారుపల్లి భాస్కర్ రావు గారి ఖాళీ స్థలము, **దక్షిణము :** రావుల వెంకటేశ్వర్లు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పాతకక్షల నేపథ్యంలో దాడి

ముదిగొండ, ఆగస్టు 26 : పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై గొడ్డలితో దాడిచేసిన ఘటన ముదిగొండ మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వనంవారికిష్టాపురం గ్రామానికి చెందిన మల్లెల రమేశ్‌కు చెన్ను నాగమల్లేశ్వరరావుకు గతంలో గొడవలు జరిగాయి. ఆదివారం గ్రామంలో బోనాల జాతర జరుగుతున్న సమయంలో నాగమల్లేశ్వరరావు రమేశ్ తలపై గొడ్డలితో దాడి చేశాడు. తీవ్ర గాయాలైన రమేశ్‌ను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. గొడవ సమయంలో రమేశ్‌కు మద్దతుగా నిలిచాడని అదేరోజు రాత్రి నాగమల్లేశ్వరరావు తన అన్న చెన్ను నాగరాజుతో కలిసి కోటి సురేశ్‌పై దాడి చేసి బండరాయితో కొట్టారు. దీంతో సురేశ్‌కు గాయాలయ్యాయి. గతంలోనూ నాగమల్లేశ్వరరావు రమేశ్ ట్రాక్టర్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించగా ఈ ఘటనపై కేసు నమోదైంది. రమేశ్ ఫిర్యాదు మేరకు నాగమల్లేశ్వరరావు, నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మురళి తెలిపారు.

బాణాపురంలో జీవాలు చోరీ

ముదిగొండ, ఆగస్టు 26 : మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో ఓ వ్యక్తి జీవాలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకెళ్లారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వత్సవాయి దేవేందర్ తన కుమార్తె వివాహం కోసం ఒక మేకపోతు, రెండు పొట్టేల్లు పెంచుకుంటున్నాడు. రోజులానే తన ఇంటి ఆవరణలో వాటిని కట్టేశాడు. సోమవారం ఉదయం లేచిచూడగా జీవాలు కనిపించలేదు. చోరీకి గురైన జీవాల విలువ సుమారు రూ.80 వేలు ఉంటుంది. దేవేందర్ ఫిర్యాదు మేరకు సీఐ మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోమట్లగూడెంలో చోరీ

చింతకాని, ఆగస్టు 26 : మండల పరిధిలోని కోటమ్లగూడెం గ్రామంలో రాచబంటి చంద్రయ్య ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చంద్రయ్య తన ఇంటికి తాళం వేసి భార్యతో కలిసి ఆదివారం కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామం వెళ్లారు. మధ్యాహ్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ముఖాలకు మాస్కులు ధరించి చంద్రయ్య ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువా తలుపులు పగులగొట్టిన దుండగులు అందులోని రూ.1.20 లక్షల నగదుతోపాటు రెండు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఇంటి ముందు గదిలో నివాసం ఉండే చంద్రయ్య కుమారుడు వలరాజు దుండగుల వెంట పడగా పరారయ్యారు. చంద్రయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై షేక్ నాగుల్‌మీరా ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు

వాహనదారులతో మాట్లాడుతున్న ఎస్సై సంధ్య

మధిర, ఆగస్టు 26 : మధిర పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా వాహనదారులు సహకరించాలని టౌన్ ఎస్సై సంధ్య కోరారు. సోమవారం పట్టణంలోని రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో స్థానికులు ఎస్సైకు సమాచారమిచ్చారు. స్పందించిన ఎస్సై షాపుల వద్దకు వెళ్లి వాహనదారులకు అవగాహన కల్పించారు. క్రమపద్ధతిలో ద్విచక్ర వాహనాలను షాపుల ఎదుట పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై లచ్చు, సిబ్బంది ఉన్నారు.

దివ్యాంగుడికి మంత్రి ఆర్థికసాయం

కూసుమంచి, ఆగస్టు 26 : కూసుమంచి సెంటర్‌లో నాలుగురోజుల కిందట విద్యుదాఘాతంతో దగ్ధమైన సెల్‌పాయింట్ నిర్వాహకుడు దివ్యాంగుడు వడ్డ్యి రాంబాబుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం రూ.50 వేలు సాయం అందించారు. సెల్‌షాపు కాలిపోయిన విషయం మంత్రికి పార్టీ నాయకులు తెలియజేశారు. స్పందించిన మంత్రి రాంబాబును క్యాంపు కార్యాలయానికి పిలిపించి సాయం అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఆర్డీఓ గణేశ్, తహసీల్దార్ సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

అన్నపూర్ణకు పలువురి నివాళి

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 26: సత్తుపల్లి పట్టణానికి చెందిన చల్లగోళ్ల అన్నపూర్ణ (90) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. తాను మరణించినా తన కళ్లతో మరో ఇద్దరికి చూపులు ప్రసాదించాలని బ్రతికుండగానే ఈ విషయాన్ని తన కుమారుడు నర్సింహారావుకు తన నేత్రాలను లయన్స్‌క్లబ్‌కు దానం చేయాలని తెలిపారు. ఈ మేరకు లయన్స్‌క్లబ్ బాధ్యులు ఆమె నేత్రాలను దానం చేశారు. అన్నపూర్ణ మృతదేహాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ వైస్‌చైర్మన్ గాదే చెన్నారావు తదితరులు సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616